నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం | 02 జనవరి 2025 | www.navatelangana.com

హరీష్ రావును కలసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రితో మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలు ఈ నూతన సంవత్సర సందర్భంగా వారి జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కలిగే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందనే ఆశ భావం వ్యక్తం చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చూసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజాపాలన అంటున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అధికారంలోకి నెట్టుతుందన్నారు. ఎక్కడి అభివృద్ధి అక్కడే కుంటుపడిందని, ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమారును అక్కన్నపేట మాజీ జడ్పిటిసి భూక్యమంగా శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక నారాయణలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాసేపు మండలంలోని పార్టీ స్థితిగతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ యోగాసనా పోటీల్లో బంగారు పతకాలు



నవతెలంగాణ-సిద్ధిపేట

సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు మంగళవారం నుంచి బుధవారం వరకు హైదరాబాదులో జరిగాయి. సిద్దిపేట యోగా క్రీడాకారిణీలు రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకంతో మెరిసారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు కోట సతీష్ మాట్లాడుతూ ఆర్టిస్టిక్ యోగాసన సీనియర్ మహిళల విభాగంలో లింగంపల్లి సింధూరి బంగారు పతకం సాధించారని, అదేవిధంగా రిథమిక్ సీనియర్ మహిళల యోగ పోటీలో ఆకారం మనిషా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. ట్రెడిషనల్ యోగాసనా సీనియర్ మహిళల విభాగంలో గుంటపల్లి పూజిత కాంస్య పతకం సాధించారని అన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాస మహర్షి యోగా కేంద్రంలో వీరు సాధన చేస్తున్నారన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి సందర్భంగా పోటీలు మాత్రం జరిగాయని, విజేతలకు మెడల్స్ ప్రధాన ఉత్సవాన్ని నిర్వహించలేదని, నిర్వాహకులు విజేతలను ప్రకటించి అభినందించారని తెలిపారు. జిల్లా యువజన క్రీడా అధికారి జయదేవ్, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రామ్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి విజేతలను అభినందించారు.

చికిత్స పొందుతూ భవన నిర్మాణ మేస్త్రి మృతి



నవతెలంగాణ-దుబ్బాక

జీవితం మీద విరక్తి చెందిన ఓ భవన నిర్మాణ మేస్త్రి మద్యంలో గడ్డి మందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడగా.. అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్న చింతల రామచంద్రం (70) భార్య, పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి ఇంట్లోనే ఉన్న మద్యంలో గడ్డి మందు కలుపుకొని తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. విషయం భార్యకు చెప్పగా స్థానికుల సాయంతో 108 వాహనంలో సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-రాయపోల్

2024 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఉల్లాసంగా ఆనందంగా కుటుంబ సభ్యులు స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి సమయం నుంచి వేడుకలు ప్రారంభించి హుషారెత్తించే పాటలతోటి నృత్యాలు చేస్తూ యువత సందడి చేశారు. సరిగ్గా అర్ధరాత్రి 12:00 గంటలకు కేకులు కట్ కట్ చేస్తూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు చిన్న పెద్దా తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ నూతన సంవత్సరంలో కొత్త కొత్త నిర్ణయాలు తీసుకొని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తుకున్నారు. అలాగే సోమవారం ఉదయం మహిళలు, ఆడపడుచులు ఇంటి ముందర రంగురంగుల కలరులతో ముగ్గులు వేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే విధంగా సుందరంగా రంగవల్లులు వేశారు. వాకిళ్లలను ముస్తాబు చేశారు. అలాగే దేవాలయాలలో ప్రేత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-సిద్ధిపేట : డిసెంబర్ 31, 2024కి వీడ్కోలు పలుకుతూ మద్యం ప్రియులు భారీగా గత సంవత్సరం కంటే ఎక్కువ మద్యంను సేవించారు. డిసెం బర్ 31 ఉదయం నుంచి మద్యం కొనుగోళ్లు జోరుగా సాగాయి. కొత్త సంవ త్సరానికి స్వాగతం పలుకుతూ, యువకులు ఎంజాయ్ చేశారని చెప్పవచ్చు. అలాగే మద్యం ప్రియులు కూడా ముందుగానే పెద్ద ప్లాన్ వేసి, పార్టీలు జోరుగా సాగించారు. ఆ పార్టీల జోరు అలా ఉంచితే, బ్రాండెడ్ మద్యం విక్రయాలు మాత్రం జోరుగా సాగాయి. అధికంగా బీర్ బాటిల్స్ కొనుగోళ్లకు మద్యం ప్రియులు ఆసక్తి చూపారని తెలుస్తోంది. పట్టణంతో పాటు మండల కేంద్రాల్లోని వైన్స్ షాపు ల వద్ద భారీ క్యూలే కనిపించాయి. ఎక్సైజ్ శాఖ మద్యం కొరత లేకుండా అన్నీ చర్య లు తీసుకుంది. దీనితో మద్యం ప్రియులు రావడమే తరువాయి, మద్యం సీసాలు కొనుగోళ్లు జోరుగా సాగాయి. గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం రూ 7.61 కోట్ల మద్యం ఎక్కువగా అమ్ముడుపోయిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

ఐదు రోజుల్లో రూ 40.53 కోట్ల మద్యం అమ్మకం

- గత సంవత్సరం కంటే రూ 7.61 కోట్ల ఎక్కువ మద్యం అమ్మ కాలు

నవతెలంగాణ-సిద్ధిపేట

డిసెంబర్ 31కి ఐదు రోజుల ముందు నుండి జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. గత సంవత్సరంలో చివరి ఐదు రోజులలో రూ 32.91 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా, 2024 సంవత్సరం చివరి ఐదు రోజుల్లో రూ 40.53 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. దీన్ని బట్టి చూస్తే గత సంవత్సరము కంటే రూ 7.61 కోట్ల మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. అంతేకాకుండా చికెన్, మటన్ షాపులు కూడా కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

2023లో 31,575 వివిధ రకాల మద్యం కేసులు అమ్ముడుపోగా, అప్పుడు వాటి విలువ రూ 24.80 కోట్లు. 2024లో 37,596 వివిధ రకాల మద్యం కేసులు అమ్ముడుపోయాయి. వీటి విలువ రూ 30.36 కోట్లు, అంటే గత సంవత్సరము కంటే రూ 5.56 కోట్లు ఎక్కువగా అమ్ముడుపోయింది. అదేవిధంగా బీరు కేసులు 2023లో 40,563 అమ్ముడుపోగా, 2024లో 50, 855 కేసులో అమ్ముడుపోయాయి. మొత్తం మీద జిల్లాలో చివరి ఐదు రోజులలో నూతన సంవత్సర స్వాగతం పలకడానికి మద్యం ప్రియులు రూ 40.53 కోట్ల మద్యాన్ని సేవించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డాక్టర్ హేమరాజ్ సింగ్



నవతెలంగాణ-దుబ్బాక

నేటి యువత చెడు మార్గంలో వెళ్తోందని, తద్వారా శారీరకంగాను మానసికంగాను కృంగిపోతున్నారని.. వెంటనే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ సూచించారు. బుధవారం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. యువత డ్రగ్స్, మత్తుపదార్థాలు వంటి చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. తమకంటూ ఓ లక్ష్యాన్ని ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

స్పీడ్ బ్రేకర్లు లేవు.. హెచ్చరిక బోర్డులు కరువు

- తరచూ ప్రమాదాలతో ఆందోళన





నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకజి మున్సిపల్ కేంద్రం నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లే రహదారి, దుబ్బాక నుంచి దుంపలపల్లి మీదుగా సిద్ధిపేటకు వెళ్లే దారిలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముస్తాబాద్ వెళ్లే దారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మారెమ్మ దేవాలయం వరకు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. ఒక్క మలుపు దగ్గర కూడా ప్రమాదకర పరిస్థితులు నివారించే విధంగా స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రోడ్డు మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చేవరకు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. డబుల్ రోడ్డు కావడంతో బైకులు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు నడిపే వారు అడ్డు అదుపు లేకుండా స్పీడ్‌గా వెళ్తున్నారు. దీంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ప్రమాదాల్లో ఎంతో మంది గాయపడి మరణించిన వారు ఉన్నారు. స్పీడ్ బ్రేకర్లు, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దుబ్బాక నుంచి సిరిసిల్ల, దుబ్బాక నుంచి సిద్దిపేట వెళ్లే ప్రధానరోడ్లలో నిత్యం పెద్దసంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. సూచిక బోర్డులు లేక మూలమలుపులు ఉండడంతో అధిక వేగంతో వెళ్లడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, సూచిక,హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

వైద్యుడిపై దాడితో ఓపి సేవలు బహిష్కరణ

నవతెలంగాణ-సిద్ధిపేట : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ రోగికి సంబంధించిన వ్యక్తి రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో డాక్టర్ హరీష్‌పై దాడి చేయగా, బుధవారం జూనియర్ వైద్యులు ఓపి సేవలను బహిష్కరించారు. వైద్యులపై దాడులు నిరంతరంగా జరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జూనియర్ వైద్యులు డిమాండ్ చేశారు. దాడి చేసిన వ్యక్తిపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం వైద్య సేవలను తిరిగి ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

మల్లన్న ఆలయ ఈవోగా రామాంజనేయులు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈవోగా రామాంజ నేయులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంచార్జ్ ఈవో అలూరి బాలాజీ డిసెంబర్ 31న పదవీ విరమణ కావడంతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ రామాంజనేయులను ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈవోకు ఆలయ ఉద్యోగులు, పాలకమండలి సభ్యులు, అర్చకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వానికి సంక్రాంతి ముగ్గులతో నిరసన

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా అధ్యక్షులు జాలిగామ బాలకిషన్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కార కొరకు 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు, చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో గత సంవత్సరంలో దీక్షలు చేసిన సందర్భంలో ఆనాటి పీసీసీ అధ్యక్షులు గౌరవనీయులు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌లో జరిగిన దీక్ష శిబిరానికి వచ్చి మీ సమస్యలను, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీఎం ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన తమ సమస్యలను పరిష్కరించలేదన్నారు. సమస్యలు పురస్కరించలేనందున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. సమస్యలను పరిష్కరించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అన్నారు. సమ్మె చేస్తున్న సందర్భంగా సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు మహిళా సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వానికి నిరసనగా ముగ్గులు వేసి నిరసన తెలిపారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ద్యాగ నవీన్ కుమార్ జిల్లా కోశాధికారి కరుణాకర్ రాష్ట్ర నాయకులు సురేందర్ జిల్లా నాయకులు వెంక రెడ్డి, మహేంద్ర చారి, కృష్ణవేణి, రాజేష్, కనకరాజ్, వరలక్ష్మి, సావిత్రి, శేఖర్, క్రాంతి కుమార్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నేరచరిత్రలో మొదటి స్థానం బీఆర్ఎస్ నాయకులదే

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్ధిపేట : 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రాష్ట్ర ఖజానాను దోచుకుని బీఆర్ఎస్ నాయకులు నేరచరిత్రలో మొదటి స్థానంలో నిలిచారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో మహిళలకు, పేద దళిత ప్రజలకు భద్రత కరువైందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి చింతన లేకుండా ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి యువత పక్కదారి పట్టకుం డా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ కట్టడి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి ఎక్కువయ్యాయని, యువత పక్కదారి పట్టి తమ విలువైన జీవితాలను కోల్పోతూన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు సీఎం పై అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బంగారు తెలంగాణ పేరిట లక్షల కోట్లు కల్వకుంట్ల కుటుంబం దోచుకొని తిన్నదని అవన్నీ సీఎం బయటకు కక్కించి కటకట పాలు చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే వెనక్కి తగ్గదని, అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లు అని అన్నారు. ప్రత్యేక విజన్‌తో అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం పాటుపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించేముందు బీఆర్ఎస్ నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలన్నారు. పాల సాయిరాం నిజాయితీపరుడిలా మాట్లాడుతున్నాడన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు నువ్వు చేసిన అక్రమాలు ప్రజలకు తెలియదా అని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ , మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం, ఫయాజుద్దీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



ఓ పక్క సంక్షేమం.. మరోపక్క అభివృద్ధి

నీలం మధు ముదిరాజ్

సీఎం రేవంత్ రెడ్డిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన మధు



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో నీలం మధు ముదిరాజ్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్పందనగా ముఖ్యమంత్రి కూడా చిరునవ్వుతో నీలం మధు ముదిరాజ్‌కు అందరూ బాగుండాలని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అర్అర్అర్, మూసీ నది ప్రక్షాళన వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

భీమ్ కోరే గామ్ మహర్ వీరుల వారసత్వాన్ని కొనసాగిద్దాం

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



- డిబిఎఫ్‌నవ తెలంగాణ- గజ్వేల్

భీమ్ కొరెగావ్ మహర్ వీరుల యుద్ధ స్ఫూర్తిదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రజ్ఞాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆధ్వర్యంలో మహర్ వీరులకు విప్లవ జోహార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ కులతత్వానికి వ్యతిరేకంగా 500 మంది మహర్ సైనికులు 1818 జనవరి 1 న పీష్వా సైన్యంతో పోరాడి విజయం సాదించిన రోజును బాబా సాహెబ్ శౌర్యదినంగా ప్రకటించిన రోజన్నారు. మన భారతదేశం పై దాడి చేసిన ఆంగ్లేయుడ్ని ఉద్దామ్ సింగ్ ప్రాణాలు తీసి పాతరెస్తే అదే సమయంలో మన దేశంలోని అగ్ర వర్ణ పీష్వాలు మన దేశ మూలవాసులైన అంటరాని ప్రజలపై దాడిచేస్తే దాడి చేసిన వారిని భీమాకోరేగామ్‌లో అదే విధంగా పాతరేసిన మహర్‌ల చరిత్ర మరువలేనిదన్నారు. బహుశా మహర్‌ల యుద్ధ స్ఫూర్తిని తెలుసుకొని కాళోజీ కవి ప్రాంతేతరులు దోపిడీ చేస్తే ప్రాంతం బయటకు తరిమి కొట్టు...ప్రాంతం వాడే మనల్ని దోపిడీ చేస్తే ..ప్రాంతం లోనే పాతిపెట్టు అన్నాడన్నాడు. మహర్ వీరుల యుద్ధ స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగుతూ నీళ్ళు, నిధులు, నియామకాలలో జనాభా ప్రాతిపదికన వాటాను సాదించుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చంద్రం,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

అంటరానితనానికి శాశ్వతంగా కొనసాగించి తమ బానిసత్వం కింద మగ్గాలని అణిచివేసిన పిష్వ బ్రాహ్మణుల పై తిరుగుబాటు చేసి ఓడించిన వీరుడు భీమా కోరేగామ్ మహర్ అని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. బుధవారం భీమా కోరేగామ్ విజయ దివాస్ సందర్భంగా గజ్వేల్ మండల్ బెజుగమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ 1818 జనవరి 1న 28 వేల పిశ్వల సైన్యాన్ని 500 మంది మహర్ వీరుల ఓడించి చరిత్రమైన విజయం సాధించారన్నాడు. ప్రతి జనవరి 1న డాక్టర్ అంబేద్కర్ భీమా కోరేగామ్ వెళ్లి మహర్ వీరుల స్తూపానికి నివాళులు అర్పించే వారని వేణు గుర్తు చేశారు. మహర్ వీరుల విజయాన్ని స్ఫూర్తితో బహుజనులు ఉద్యమించాలని కోరారు. అలాగే దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుంచి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అండలు సత్యనారాయణ, గ్రామ నాయకులు కళాధర్, చంద్రం, బాల్ నర్సింలు , బాల్ రాజు,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి సేవలు చిరస్మయం

- బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ : దివంగత మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి సేవలు చిరస్మయంగా నిలిచిపోతాయని ఆయన కుమారుడు బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే దివనంతనేత గజ్వేల్ సైదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో రంగారెడ్డి పాత్ర గొప్పదని ఆయన గుర్తు చేశారు. ఇందిరాగాంధీ కుటుంబంతో సన్నిహితంగా ఉంటూ ఉమ్మడి మెదక్ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోయిన ఘనత ఉందన్నారు. అప్పట్లో ప్రభుత్వ కార్యాలయాలు గజ్వేల్‌కు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించినట్లు ఆయన గుర్తు చేశారు. అనేక కుటుంబాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఘనత కూడా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో రంగారెడ్డి సేవలు గుర్తు చేసుకుంటారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దివంగత గజ్వేల్ సైదయ్య నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి గజ్వేల్ అభివృద్ధి సాధించి పెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి ద్వారా రాజకీయాలకు వచ్చిన సైదయ్య నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ముద్ర వేసుకున్నారని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఇద్దరు నేతలు కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు ఉప్పల మధు, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మీనరసిం హారెడ్డి, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, హరి కుమార్, హైదర్ ఇక్బాల్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.




జవాన్ ఆత్మహత్య



నవతెలంగాణ -మెదక్ : మెదక్ మున్సిపల్ డంప్ యార్డ్‌లో బుధవారం మెదక్ మున్సిపాలిటీలో జవాన్‌గా పనిచేస్తున్న సంజీవ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఎందుకు చనిపోయాడన్న వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజాసేవలో ముందు ఉంటా ... !

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ- మెదక్

హైదరాబాద్ నగరాభివృద్ధికి, ప్రజాసేవకు ఎప్పుడూ ముందుంటానని కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు ఉత్తర తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. ముఖ్యంగా పారడైస్, బోయినపల్లి, కొంపల్లి, మేడ్చల్, ఆల్వాల్, హకీంపేట్, షామీర్పేట్ ప్రాంతాల ప్రజలకు మెట్రో సేవలు తీసుకురావడం కోసం కృషి చేశానని తెలిపారు. ఆయా ప్రాంతాలకు మెట్రో సేవలను తీసుకురావాలనే సంకల్పంతో ఎప్పటినుండో తాపత్రయ పడుతున్నానని తెలిపారు. ఏడాది క్రితం రాష్ట్రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడంలో కృషి చేశానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో అనేకసార్లు ఈ విషయంపై చర్చించానని తెలిపారు. మెట్రో సేవలు అందుబాటులోకి రావడం ద్వారా బోయిన్పల్లి, ఆల్వాల్, కొంపల్లి, హకీంపేట్, మేడ్చల్ ప్రాంతాలతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలకు హైదరాబాద్ మహా నగరంతో కనెక్టివిటీ మరింత మెరుగవుతుందని వివరించారు. కంటోన్మెంట్, సైనిక్పురి తదితర ప్రాంతాల ప్రజలకు మెట్రో సర్వీస్‌ల ద్వారా కలగనున్న ఉపయోగాలను రాష్ట్ర ప్రభుత్వానికి సవివరంగా వివరించానని తెలిపారు. అనేక దఫాలుగా చేసిన విన్నపాలను, విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం పారడైజ్ నుంచి మేడ్చల్‌కు, జేబీఎస్ నుంచి షామీర్పేటకు మెట్రో సర్వీసులను అందించాలని నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే నూతన సంవత్సర కానుకగా ఆయా సర్వీసులకు అవసరమైన డిపిఆర్‌లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. దీంతో ఎన్నో ఏళ్లుగా మెట్రో సేవల కోసం ఎదురుచూస్తున్న ప్రజల కల నెరవేరినట్లు అయిందని హనుమంతరావు తెలిపారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
గురువారం | 02 జనవరి 2025 | www.navatelangana.com

సీపీఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబురాలు



నవతెలంగాణ-సదాశివపేట
భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర 2025 సంబరాలను జరిపారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ కేక్‌కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ మంచి జరగాలని.. సుఖ శాంతులతో అన్నదమ్ములవలె కలిసి ఉండాలని, కులమతాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ షఫీ, ఏఐటీయూసీ నాయకులు శంకరప్ప, మగ్దుమ్, సాదిక్ అలి, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాజేష్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ చైర్మెన్ రాజేష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదుల్, ఫిలిప్, దీపక్, రాకేష్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.





గణేష్‌గడ్డ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు
నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభిలాశించారు. నూతన సంవ త్సరం సందర్భంగా బుధవారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



నల్ల పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మనూర్
మండలంలోని బోరంచ గ్రామంలో గల ప్రసిద్ధి చెందిన నల్ల పోచమ్మ ఆలయాన్ని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ్ రెడ్డి బుధవారం సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నియోజక వర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోజరెడ్డి బ్రహ్మ నందరెడ్డి, సంజీవ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రిని కలిసిన శ్రీనివాస్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, కార్పొరేషన్ చైర్మెన్ ఫైమ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



చంద్రారెడ్డిని కలిసిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం
నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బొల్లారం మున్సిపాల్టీ పరిధికి చెందిన 'మా అంబి సేవా సమితి' సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కొత్త సంవత్సరంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా ముందుకు సాగాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. చంద్రారెడ్డిని కలిసిన వారిలో సేవా సమితి అధ్యక్షురాలు దుర్గావతి దేవి, పరంశీలా, గీతా దేవి, ఆశ, సుమిత్రా, శివమణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, స్థానిక నాయకులు దిననాద్ కార్యవర్గ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అతివేగంతో డివైడర్ ఢీకొట్టిన బైక్

ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-జోగిపేట
జోగిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రధాన రహదారి పై బైక్ పై వెళ్తున్న వ్యక్తి అతివేగంతో బైకును నడుపుతూ అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో అందోల్ మండలం అల్మాయిపేట గ్రామానికి చెందిన మహబూబ్ పాషా (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాల ప్రకారం.. అల్మాయిపేట గ్రామానికి చెందిన మహబూబ్ పాషా, వాజిద్ లు జోగిపేటలో పని ముగించుకొని తిరిగి సొంత గ్రామానికి వెళుతుండగా అతివేగంగా బైకును నడుపుతున్న పాషా ఒక్కసారిగా డివైడర్‌ను ఢీకొట్టాడు. దాంతో అతను అక్కడికక్కడే మృతి చెందగా, వెనకాల కూర్చున్న వాజిద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు చేస్తున్నారు. పాషా మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు ఎస్సై తెలిపారు.

చౌటకూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-చౌటకూర్
మండల కేంద్రంలోని సీఎస్ఐ సెంట్రల్ చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని బుధవారం స్థానిక ప్రెస్బిటర్ ఇన్చార్జి గురువులు ఎం.రవి కుమార్ ఆధ్వర్యంలో కృతజ్ఞత ఆరాధనను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రార్థన అనంతరం సండే స్కూల్ పిల్లలతో కలిసి ప్రార్థన చేసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. పిల్లలకు కేక్ తినిపిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరు నూతన సంవత్సరపు వాగ్దానాలను తీసుకొని వెళ్లాలన్నారు. ఈ ఆరాధనలో స్థానిక సంఘ నాయకులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేజింతల్ జాతరలో జన సందోహం



సెలవు రోజు కావడంతో పెరిగిన సందర్శకుల తాకిడి

హాజరైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు.. ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్
రేజింతల్ స్వయంభు సిద్ధివినాయక ఆలయం బుధవారం సందర్శకులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరానికి తోడు.. సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇతర రాష్ట్రాల నుంచి సైతం సందర్శకులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ 225 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజున సిద్ధివినాయక స్వామివారి అభిషేకం ఘనంగా నిర్వహించారు. 60 హోమ గుండాల్లో 150 మంది పురోహితులు 300 మంది దంపతులతో యజ్ఞహోమం, పూజలు చేయించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందజేశారు. జాతరకు రూరల్ సీఐ హనుమంతు ఆధ్వర్యంలో హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ సిబ్బందితో కలిసి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు..

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు.. స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, పార్టీ స్థానిక నేతలతో కలిసి ఉత్సవాలకు హాజరయ్యారు. ముందుగా ఆలయ ముఖద్వారం నుంచి ఆలయట్రస్ట్ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం, హారతి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా శాలువాతో సన్మానించి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జయంతి ఉత్సవాల్లో, యజ్ఞ హోమాల్లో పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్ధి వినాయక ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్నదన్నారు. భక్తుల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోందన్నారు. ప్రతీయేడు లాగే జయంతి ఉత్సవాలకు హాజరైనట్టు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ ప్రవీణ్ తదితరులు కలిసి ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి అల్లాడి నరసింహులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తాజా మాజీ జెడ్పిటిసి స్వప్న భాస్కర్, ముంగి నరసింహారెడ్డి, గణేష్ పూర్ కిష్టారెడ్డి, భూమారెడ్డి, ప్రవీణ్, అశోక్ పాటిల్, తుక్కారెడ్డి, నిరంజన్ రెడ్డి, మామిడిగి చంద్రప్ప తదితరులున్నారు.



ఎస్టీయూ-2025 డైరీ ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-సంగారెడ్డి
స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూటీఎస్) సంగారెడ్డి జిల్లా శాఖ 2025 నూతన సంవత్సర డైరీని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలి మాట్లాడుతూ.. దేశంలోనే మొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అని మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి స్పందిస్తూ ఎస్టీయూ సంఘంతో తనకు పరిచయం ఉన్నదని, గొప్ప చరిత్ర గల సంఘమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, సదాశి వపేట మండలా ధ్యక్షులు నరసింహారాజు, మునిపల్లి మండలాధ్యక్షులు ఖయ్యుం, కల్హేర్ మండలాధ్యక్షులు రామారావు, జిల్లా కార్యదర్శి ఎంకేషా అలీ, జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కన్నుల పండుగ్గా అయ్యప్ప మహా పడిపూజ

- పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సదాశివపేట
సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోదరుడు, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో 29వ మహా పడిపూజ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలతో అయ్యప్ప నామ సంకీర్తనలు ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ అప్ప, అరుణ్ గురుస్వామి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, నాయకులు శివకుమార్, మధుసూదన్ రెడ్డి, పట్నం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిని డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలి

- అందుకు అందరూ సహకారం అందించాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- డిసెంబర్ 31 అర్ధరాత్రి డ్రంక్‌డ్రైవ్‌లో పట్టుబడిన 282 మందికి జరిమానా



నవతెలంగాణ-సంగారెడ్డి
మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండాలని.. సంగారెడ్డిని డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో తమవంతు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండ్రోజులుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన 282 మందిని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి, జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ వాహనాల తనిఖీలు సంవత్సరం పొడవుతున్న ఉంటాయని.. ప్రజలు ఎవ్వరు కూడా ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించొద్దని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియ మాలను పాటించాలని జిల్లా ప్రజలను కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించి, వాహనాలు నడిపిన వారికి జరిమానాతో పాటు, జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పింది. అందులో సైబర్ నేరాల గురించి మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ట్రాఫిక్ నియమాల గురించి మరియు ఉమెన్ సేఫ్టీ గురించి జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి గాను స్పెషల్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా జిల్లా ప్రజల్లో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం విషయమై సంగారెడ్డి జిల్లా పోలీస్‌శాఖలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఎస్-ఎన్ఏబి ద్వారా సత్ఫలితాలను రాబట్టడం జరిగిందన్నారు. ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్టు దృష్టికి వస్తే వెంట నే సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ 871265677కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల అభివృద్ధికి సహకరిస్తా

- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం
రిటైర్డ్ ఉద్యోగస్తుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం రిటైర్డ్ ఉద్యో గుల సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగుల భాగోగులకు తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు నాగభూషణం, రావ ులు, బసవరాజ్, విశ్వనాథరావు, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, ప్రకాష్, విజయమోహన్, కిషన్‌తదితరులు పాల్గొన్నారు.

కొకణందాస్ మహారాజ్ ఆలయ వార్షికోత్సంలో చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
మండలంలోని తుర్కపల్లిలో బుధవారం జరిగిన వర కొకణందాస్ మహారాజ్ ఆలయ 96వ వార్షికోత్సవ వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దత్తుగౌడ్, దామన్న వెంకన్న నర్సింహారెడ్డి, లక్ష్మగొండ, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, పండరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

వితంతువు మహిళలకు చీరలు పంపిణీ..

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కీర్తిశేషులు పీకేఆర్ స్వగృహంలో నూతన సంవత్సరం సందర్భంగా వితంతువులకు, బీద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే నియోజవర్గ ప్రజలకు కార్యకర్తలకు, బంధు మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైమన్, శివాజీ పటేల్, మాజీ ఎంపీ టీసీ అర్జున్ సామెల్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్ పై అవగాహన



నవతెలంగాణ-పటాన్‌చెరు
ఔట్ రీచ్‌లో భాగంగా బాచుపల్లిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషన్ స్కూల్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్ పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో బుధవారం నిర్వహించారు. ముఖాముఖి, కొన్ని ప్రయోగాత్మక కార్యకలాపాలతో పాటు గీతం హైదరాబాద్ ప్రాంగణ సందర్శనను కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆర్కిటెక్చర్ రంగంలో విలువైన అంతర్దృష్టులను అందించం, వారిలో ఉత్సుకతను పెంపొందించడం లక్ష్యంగా దీనిని నిర్వహించారు. ఆర్కి టెక్చర్ అధ్యాపకులు అభిషేక్ కుమార్ సింగ్, స్నిగ్ధా రాయ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా అవగాహన, సృజనాత్మక స్ఫూర్తిని ప్రోత్సహించడానికి రూపొందించిన ఆకర్షణీయమైన కార్యక లాపాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. డిజైన్ సూత్రాలు, స్థిరమైన నిర్మాణ పద్ధతులు, కమ్యూనిటీలను రూపొందించడంలో ఆర్కిటెక్చర్ సామాజిక పాత్రతో సహావాస్తు విద్య, దాని అభ్యాసం ముఖ్యఅంశాలను వారికి వివరించారు.

'రావూస్' పాఠశాలలో స్పోర్ట్స్ మీట్





నవతెలంగాణ-కొండాపూర్
రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ సంగారెడ్డి బ్రాంచ్‌లో వింటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన ఆరు బ్రాంచ్‌ల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీవ్రమైన ఉత్కంఠతో సాగిన పోటీల్లో సంగారెడ్డి బ్రాంచ్ అత్యుత్తమ ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ అధ్యక్షుడు అభిజీత్ మద్నూర్కర్ హాజరై.. విద్యార్థులకు ప్రోత్సాహకరమైన ప్రసంగం చేశారు. రావూస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ శ్రీ ప్రభాకర్‌రావు, సీఈవో నిధిన్ రావు, డైరెక్టర్ కీర్తన, స్టేట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, జోన్ కోఆర్డినేటర్ నిఖిల్ రంగరాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ అశ్విని, అన్ని బ్రాంచ్‌ల ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా వీగియర్స్ బైక్ రైడింగ్ క్లబ్ నిర్వహించిన బైక్ ఆఫ్‌రోడింగ్ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్య అతిథులు తమ ప్రసంగంలో విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక శక్తి పెంపొందించడానికి క్రీడలు కీలకమని తెలిపారు. విజేతలకు ట్రోఫీలు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. రావూస్ గ్రూప్ చైర్మన్ ప్రభాకర్ రావు, సంగారెడ్డి బ్రాంచ్ విద్యార్థుల విజయాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయం సాధించడానికి శ్రమించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలు దినచర్యలో భాగం కావాలి

- క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు
క్రీడలు దినచర్యలో భాగం కావాలని.. క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ ఎలెవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 31స్ట్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటితోపాటు పటాన్‌చెరు, అమీన్పూర్, జిన్నారం లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. గత 17ఏండ్లుగా యువత కోసం 31 నైట్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. అనంతరం విజేతలుగా నిలిచిన నిరంజన్ 11, కేబీఎస్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ పుర పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్
జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ మెదక్-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పట్లోళ్లసంజీవరెడ్డి ఆయన నివాసం వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోదీపక్‌రెడ్డి, నారాయణజాదవ్ ఎస్టీ సెల్‌నాయకుడు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు



నవతెలంగాణ-జహీరాబాద్
కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, సోనియా గాంధీపై, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అల్గోల్ గ్రామా నికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడని.. అతడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పొట్టివాడు అని, ప్రతినెల రూ.1000 కోట్లు జాతీయ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రం నుంచి అందజేస్తున్నట్టు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత అల్గోల్ రోడ్డుకు రూ.30కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేయించి.. మరమ్మతుల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఫోటోలు దిగుతుంటే.. వారిపై కూడా శ్రీనివాసరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. శ్రీనివాసరెడ్డిపై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమిలాలోద్దిన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ అక్బర్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు గోపాల్, మాజీ ఎంపీపీ గుండారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ మేటి

- రామయంపేట సిఐ వెంకట రాజ గౌడ్



నవతెలంగాణ-రామాయంపేట

సమస్యలను వెలికి తీయడంలో నవ తెలంగాణ మేటి అని రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ అన్నారు. బుధవారం నవ తెలంగాణ 2025 క్యాలెండర్ ను రామాయపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో సామాజిక స్పృహతో నవ తెలంగాణ పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎస్సై బాలరాజు, నవ తెలంగాణ జిల్లా బాధ్యులు తొగరి మల్లేశం, స్థానిక నవతెలంగాణ విలేఖరి బసన్నపల్లి మల్లేశం, దాకి సిద్ధరాములు ఉన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



నవతెలంగాణ-మెదక్

మెదక్:లి జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులకు, అధికారులకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రజా ప్రతినిధులకు మరియు పట్టణ పుర ప్రముఖులకు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరంలో జిల్లా అన్ని వర్గాల ఉద్యోగులతో పాటు ప్రజలందరికీ వారి ఆకాంక్షలు ఆశయాలు నేరవేరే విధంగా భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని ప్రధానంగా విద్యార్థులు వారు ఎంచుకున్న రంగాలలో లక్ష్యాన్ని సాధించే విధంగా ప్రయత్నాలు తీవ్రతరం చేయాలని, నిరుద్యోగులు ఉద్యోగ ప్రయత్నాలలో సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు.

శబరిమళ బయలుదేరిన అయ్యప్ప స్వాములు

- పయనమైన అయ్యప్ప స్వామి దీక్షాదారులు



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామంలో అయ్యప్ప స్వామి మాలధారణ పొందిన అయ్యప్ప స్వాములు కేరళ రాష్ట్రంలోని శబరిమళ ఆలయానికి బుధవారం బయలుదేరి వెళ్లారు. తాము స్వీకరించిన అయ్యప్ప మాలను నియమ నిష్ఠలతో, కఠోర దీక్షతో అయ్యప్ప మాల మండలాన్ని పూర్తి చేసుకున్న శివ్వంపేట, గూడూరు అయ్యప్ప స్వాములు శబరిమళ ఆలయానికి బయలుదేరి వెళ్లారు. వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కార్యక్రమం నిర్వహించగా అయ్యప్ప స్వాములు ఇరుముడులతో శబరిమళ యాత్రకు స్వాములు పయనమయ్యారు. శివ్వంపేట శ్రీబగలాముఖీ దర్శనం అనంతరం శివ్వంపేట అయ్యప్ప స్వాములతో పాటు గూడూరు అయ్యప్ప స్వాములు తదితరులు శబరి అయ్యప్ప స్వామి దరర్శనానికి స్వాములు వెళ్లడం జరిగినది.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

మండల కేంద్రమైన శివ్వంపేట కోదండ రామాలయంలో స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్ప స్వామి సన్నిధానం పొందిన అయ్యప్ప స్వాములు ఇరుముడులతో బుధవారం శబరిమలకు బయలుదేరి వెళు న్న సందర్భంగా కేపెచ్ఆర్ ట్రస్ట్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కల్లూరి హనుమంతరావు మండలంలోని ఎదుల్లాపూర్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు దంపతులు అన్నదానం చేశారు.

అయ్యప్పకు చైర్మన్ దంపతుల పాలాభిషేకం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని అయ్యప్ప దేవస్థానంలో నూతన సంవత్సర సందర్భంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న దంపతులు అయ్యప్పకు పాలాభిషేకం చేసి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం చైర్మన్ ఆకుల వెంకన్న మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, భానుమూర్తి దేవస్థానం పూజారి సురేందర్ రెడ్డి, శివరాం, శ్రీకాంత్ బుచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

వల్లూరులో మళ్ళీ ఫ్లెక్సీల గొడవ

- పరిస్థితి అదుపులో ఉందన్న ఎస్ఐ



నవతెలంగాణ-నార్సింగి

గత దసరా దీపావళి పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించి వేయడంపై గొడవ జరిగింది. అప్పట్లో స్థానిక పోలీసులు గ్రామస్థులకు సముదాయించి, ఇక ముందు గ్రామంలో ఎలాంటి ఫ్లెక్సీలను పెట్టకూడదని సూచించారు. మళ్ళీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ 31 డిసెంబర్‌న వల్లూరు గ్రామంలోని గాంధీ చౌరస్తా వద్ద కొందరు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇదే విషయమై మంగళవారం రాత్రి గ్రామంలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ రామాయంపేట సీఐ వెంకట్ రాజు గౌడ్‌తో పాటు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చించి శాంతింపజేశారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితులు అదుపులో ఉన్నాయని, ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగలేదని, వదంతులు నమ్మవద్దన్నారు. అవాస్తవాలు వ్యాపింప చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ హెచ్చరించారు.

అర్ధరాత్రి డ్రంక్ ఆండ్ డ్రైవ్ తనిఖీలు



నవతెలంగాణ-శివ్వంపేట : జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు డిసెంబర్ 31న మంగళవారం అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని ఎస్ఐ మధుకర్ రెడ్డి బుధవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడొద్దని, ప్రమాదాలకు కారకులై కుటుంబాలను ఆగం చేయొద్దని ఎస్ఐ హితువు పలికారు.

తూప్రాన్ ఏఎస్ఐ బత్తుల మల్లప్ప పదవీ విరమణ

ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బత్తుల మల్లప్ప పదవీ విరమణ పొందారు. డిసెంబర్ 31,2024 న పదవీ విరమణ పొందిన ఆయనకు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ లు ఏఎస్ఐ మల్లప్పను ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తుల మల్లప్ప పోలీసు శాఖలో చేసిన సేవలను కొనియాడారు. మల్లప్ప తన సహచర పోలీసులతో,ఉద్యోగులతో పాటు జర్నలిస్టు మిత్రులతో ఎంతో సన్నిహితంగా ఉండి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా భక్తుల మల్లప్ప మాట్లాడుతూ తన జీవితంలో చిన్నప్పటినుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పోలీస్ గా విధులు సక్రమంగా నిర్వహించి అనేక ప్రశంసలు అందుకున్నానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ వెంకటరెడ్డి, సిఐ రంగకృష్ణ, ఎస్ఐ జి.శివానందం, వివిధ మండలాల ఎస్ఐలు,ఎస్సై 2 యాదగిరి,ఏఎస్ఐ లక్ష్మి హెడ్ కానిస్టేబుల్ లు,పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.



అభాగ్యులకు అండగా నిలుస్తున్న కలెక్టర్

- దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి
- దివ్యాంగుల వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ-మెదక్

స్వార్థం పెరిగిపోతున్న నేటి రోజుల్లో. వికలాంగులకు అండగా,దీనులకు బాసటగా నిలుస్తున్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఉన్నత ఉద్యోగం వచ్చిందంటే చాలు ఎవరిని పట్టించుకోకుండా ఉంటున్న వారు సమాజంలో ఎంతోమంది ఉన్నారు. కానీ తగ్గింపు తత్వంతో ముందుకు సాగుతూ దీనులకు బాసటగా నిలుస్తున్న వారు సమాజంలో తక్కువగా ఉంటారు అనడంలో ఎలాంటిసందేహం లేదు. దీనులకు మహోపకారిగా నిలుస్తూ పట్టించుకున్న నాధుడే ఉండడు. చీదరిస్తూ హేళన చేస్తూ వెక్కిరిస్తూనే ఉంటారు. ఎన్నిసార్లు వస్తారు ఎందుకు వస్తున్నారంటూ బెదిరింపులకు దిగుతున్న కొందరు అధికారులు సిగ్గు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ తరుణంలో వికలాంగుల పాలిట ఆశీర్వాదకరంగా ఉంటూ మహాత్మునిగా సేవలు అందిస్తూ తన తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు కలెక్టర్ రాహుల్ రాజ్.. అనారోగ్యంతో ఉన్నవారు. అనారోగ్యం పాలైన వారిని. వికలాంగులుగా మారిన వారిని సమాజం మరింత దూరం చేస్తుంది. డబ్బు సంపాదిస్తేనే కుటుంబం సమాజం అంతా ప్రేమిస్తున్న నేపథ్యంలో అలా కాకుండా అభాగ్యులకు అందరికీ తాను తనతో పాటు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నారు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.. దివ్యాంగుల కష్టాలు తొలగించాలనే ఉద్దేశంతో వారికోసం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకమైన ప్రజావాణి ఏర్పాటు చేయడం గమనార్హం. అంతేకాకుండా దీనుల కష్టాలు తీర్చేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. దివ్యాంగులు ఆశీర్వాదాలు కుమ్మరిస్తున్నారు. దివ్యాంగులకు తాను ఉన్నానంటూ భరోసా కల్పించడమే కాకుండా వారికష్టాలు తీర్చేందుకు ప్రతి మంగళవారం ప్రత్యేకమైన ప్రజావాణి ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లాలోని దివ్యాంగులందరిని పిలిపించుకొని. ప్రతి ఒక్క దివ్యాంగుడితో మాట్లాడి వారి గోడు సావధానంగా విని



తన పరిధిలోని వాటన్నింటినీ పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ రాముల్ రాజ్ చర్యలు తీసుకుంటున్నారు. దివ్యాంగులను చేరదీసి వారికోసం ప్రజావాణి హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లాలోని వైద్య బృందంతో చర్చించారు వారితోచర్చించి అన్ని విధాలుగా వౌద్య సేవలు అందించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరితో ఇతరశాఖల అధికారులు ఫోన్ల ద్వారా వైద్య శిబిరానికి వచ్చి వైద్యం చేయించుకోవాలని కోరడం పట్ల యంత్రాంగం చిత్తశుద్ధిని చాటుతోంది. 9 మందివైద్య నిపుణులతో ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంఉగలకు పప్రత్యూ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు

- మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ





నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో గజ్వేల్ ముద్దుబిడ్డ, జనంమెచ్చిన జననాయకులు, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో జీవించాలని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో అభివృద్ధి పనులను అందించాలని, గజ్వేల్ నియో జకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మున్సిపాలిటీ, మండ లాన్ని నర్సారెడ్డి సహకారంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని, రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీ, మండలంగా నర్సారెడ్డి సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తూప్రాన్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ గడప దేవేందర్,నేత మహేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా,కౌన్సిలర్లు కోడిప్యాక నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి, చింతా రవీందర్ రెడ్డి,బాణాపురం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు గౌడ్, ఉమర్, బొల్లు నాగులు, తుమ్మెట శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, టి ఎస్ శ్రీనివాస్, దుర్గం నాగేష్,మామిండ్ల శ్రీనివాస్, తిమ్మాపురం నరసింహులు, బాయికాడి వెంకటేష్, అస్నోభాయ్, కొత్తపల్లి నర్సింగరావు, గుర్రం రాములు, పిట్ల మల్లేష్, లింగం, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు..

వేర్వేరు ఘటనలలో కేసులు నమోదు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలో పలు ఘటనలకు సంబంధించి కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సిరిమతి జెరా,బీహారి జెరా భార్యభర్తలు తమ కుమారులతో కలిసి మండలంలోని రూప్లతాండకు చెందిన కిషన్ ఇటుక బట్టీలలో గత మూడు సంవత్సరాలుగా కూలీలుగా పని చేస్తున్నారు. పనిలో భాగంగా డిసెంబర్ 28న ఇటిక బట్టిలో బూడిద నింపే క్రమంలో బీహారి జెరా (55) ప్రమాదవశాత్తు నిచ్చేనపై నుండి కింద జారిపడగా మెడపై, కడుపులో తీవ్రంగా గాయాలయ్యాయని, ప్రమాదం గమనించిన కుటుంబసభ్యులు అతన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డిసెంబర్ 31వ తేదిన మరణించినట్లు తెలిపారు. బుధవారం మృతుడి భార్య సిరిమతి జెరా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శివ్వంపేటలో దాడి ఘటనలో కేసు

మండలంలోని తుక్యతాండకు చెందిన సభవత్ రమేష్, కోలా నాజం ఇద్దరు కలిసి మండల కేంద్రమైన శివ్వంపేటలో పవన్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 31న రాత్రి 10 గంటల సమయంలో రెస్టారెంట్ మూసివేస్తున్న సమయంలో శివ్వంపేటకు చెందిన పెద్దకోళ్ల ప్రవీణ్, చింతకింది బిక్షపతి వచ్చి చికెన్ లాలీపాప్ కావాలని అడగగా, అయిపోయిందని చెప్పగా, మేము లోకల్ వాళ్ళం మాకెందుకీయ్యరని కౌంటర్ పైనున్న రమేష్‌పై దాడి చేశారు. బుధవారం బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

- 12 మంది అరెస్ట్, రూ.52,500 నగదు స్వాధీనం
- 5 బైకులు, ఒక యాక్టివా, ఒక ఆటో సీజ్ చేసిన సీఐ రంగకృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులోని బయన్న గుట్టపై పేకాట ఆడుతున్నారనే పక్కాగా నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగకృష్ణ నేతృత్వంలో పోలీస్ బలగాలతో బుధవారం మెరుపు దాడులు చేశారు. మున్సిపాలిటీ పరిధి అల్లాపూర్ శివారులోని పేకాట స్థావరాలపై మెరుపు దాడి చేసి పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి సెల్ ఫోన్లు, రూ. 52,500 నగదు, ఐదు బైకులు ఒక హెూండా యాక్టివా, ఒక ఆటోను స్వాదీనం చేసుకొని సీజ్ చేసి 12 మందిని అరెస్ట్ చేసి విచారించినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో అల్లాపూర్ పోతరాజు పల్లి తూప్రాన్ గ్రామాలకు చెందిన తలారి యాదగిరి, మన్నె భాస్కర్, రేపల్లె నాగరాజు, సిల్వర్ ఆంజనేయులు, మస్కూరి రాజు, దుర్గం సాయిబాబా, కత్తుల వెంకటేష్, ఫైనం సాయికుమార్, తాళ్ల సంజీవ్ కుమార్, చెట్లపల్లి దుర్గయ్య, సత్యనారాయణ, పూజారి సాయి కుమార్ గౌడ్‌లు పట్టుబడినట్లు సిఐ రంగ కృష్ణ తెలిపారు. ఈ మేరకు తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.శివానందం, ఎస్సై 2 యాదగిరి లు తెలిపారు.

పేద కుటుంబాలకు అండగా ఉంటా

- నాయకులు భాస్కర్‌యాదవ్



నవతెలంగాణ-మనోహరాబాద్

నిరుపేదల సంక్షేమం కోసం తాను పాటుపడతానని వారిని ఆదుకోవడానికి ముందుంటానని నాయకులు చీర్ల భాస్కర్‌యాదవ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని మూడు నిరుపేద కుటుంబాలకు బుధవారం సుగుణాల రాజు లావణ్య, పత్రి అనిత యాదగిరి, తాడెపు లక్ష్మి కుటుంబాలకు 25 కేజీల బియ్యం, ఇంటికి సరిపడా కిరాణా సామాగ్రిని అందజేశారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలైన వీరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకుని వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో సామాగ్రిని అందజేసినట్టు తెలిపారు. తాను ఎవరైనా నిరుపేద కుటుంబాలను ఆదుకుంటానని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లనున్నట్టు ఆయన తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం కూడా ఆనందంగా ఉండాలని అలాంటి కుటుంబాలకు తాను అండగా ఉంటానని భాస్కర్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి బాబూరావ్, పొట్టొల్ల రేణుగౌడ్, కేషబోయిన నర్సింగ్‌యాదవ్, ఇమాంపూర్ శివగౌడ్, గంగపుత్ర నవీన్, ర్యాకల నరేస్‌గౌడ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బాటలో నడవాలి



నవతెలంగాణ-మెదక్.

ప్రజలందరూ ఏసుక్రీస్తు బాటలో పయనించి ముందుకు సాగాలని సి ఎస్ ఐ ,సి జి ఎన్ ఎం పాస్టర్లు అబ్రహం, పౌలులు తెలిపారు బుధవారం నూతన సంవత్సర వేడుకల ను ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు ఆయా చర్చిలలో ఘనంగా నిర్వహించారు ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసుకొని ఒక ఒకరికి ఒకరు తినిపించుకుని సంతోషంగా గడిపారు. అందరికీ మంచి జరగాలని జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు భక్తులు తెలిపారు. చర్చి అఫ్ ఇండియా మెదక్ సెంట్రల్ పాస్టర్ పరిధిలోని మద్దుల వాయి ముత్తాయి కోట కూర్చున్న పల్లి , ముత్తాయిపల్లి, నాగారం గ్రామాలలోని చర్చిలలో నిర్వహించిన ఆరాధనలో పాస్టర్ అబ్రహం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొత్త సంవత్సరం వేడుకలలో భక్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఏసుక్రీస్తు నరుని అవతారంలో భూమిపైకి వచ్చాడన్నారు. ప్రజలను చేస్తున్న పాపాలను హరించడానికి తన ప్రాణాలను పణంగా పెట్టాడని చెప్పారు. ఏసుక్రీస్తును నమ్ముకుని ప్రతి ఒక్కరు బాగుపడ్డారని తెలిపారు. కొత్త సంవత్సరం కేకు ను కట్ చేసి మహిళలు ఒకరు కోరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సిజిఎన్ ఎం పాస్టర్ పపౌలు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మద్దెల మావణ య్య తలారి స్వామి, పంపం దావీదు తలారి సాయిలు, మద్దెల కుమార్, తలారి అరుణ్ కుమార్, తలారి ప్రకాష్ లింగాల, సుధాకర్, సిద్ధయ్య, దుర్గారి రమేష్, లింగంపల్లి శ్యాంసన్‌తో పాటు వందమంది భక్తులు చిన్నలు పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు.

భర్మస్వామి ఆలయంలో భక్తుల పూజలు



నవతెలంగాణ-శివ్వంపేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పిల్లుట్ల శ్రీభర్మస్వామి దేవాలయంలో బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని భక్తులు స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. భర్మస్వామి ఆలయంలో పూజల అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే భర్మస్వామి దర్శనం కోసం స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో శివలిం గానికి అభిషేకం నిర్వహిం చి మొక్కులు చెల్లించు కున్నారు.

బీసీల డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా బీసీలను పట్టించుకోవడంలేదు
- వెంటనే డిక్లరేషన్‌ను ప్రకటించిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

నవతెలంగాణ-మనోహరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తామని కాంగ్రెస్ పారశ్రీన్టీ కామారెడ్డి బహిరంగ సభలో డిక్లరేషన్ చేసిందని, అయినా ఇప్పటి వరకు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తుందని బీసీ సంఘం నాయకులు దాసరి నరేష్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ నాగభూషణం, నాయకులు పంజా భిక్షపతిలు ఆరోపించా రు. మండలంలోని దండుపల్లి వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా కాలయాపన చేయాలని చూస్తుందన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత ఈ నెల 3న బీసీ గర్జనను ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మనోహరాబాద్ మండలంలో నుండి సుమారు ఐదు వేల మందిని తరలిస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు బీసీల డిక్లరేషన్‌పై ఎక్కడా మాట్లాడడం లేదని వారు పేర్కొన్నారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే బీసీలకు ఇచ్చిన హమీలను అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు యాదాగౌడ్, మహేష్‌గౌడ్, రాజుయాదవ్, వెంకటేష్‌గౌడ్, భిక్షపతి, యాదయ్య యాదవ్, మురళి మోహన్, బాలేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



ఇండిపెండెంట్ చర్చిలో ప్రార్థనలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఇండిపెండెంట్ చర్చిలో పాస్టర్ కాంతి రాజు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి ప్రార్థనలు చేశారు. నస్కల్, తిప్పనగుల్ల ,కాసింపూర్ గ్రామాల నుండి ఏసుక్రీస్తు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రార్థనలో పాల్గొన్నారు. ఆటలలో క్యారల్స్ లో పాల్గొన్న వారికి బహుమతులను అందజేయడం జరిగింది. క్రిస్టమస్ పండగ నుండి కష్టపడి పనిచేసిన వారిని అందరిని అభినందించారు. నూతన సంవత్సరం సందర్భంగా పాస్టర్ కాంతి రాజు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ యేసు క్రీస్తు దయామయుడు కరుణామయుడు అని సకల జీవుల యందు ప్రేమ గల దేవుడన్నారు. అదేవిధంగా ఏసుప్రభు భక్తులు కూడా సత్యమునే మాట్లాడాలని ఆయన యందు విశ్వాసం ఉంచువారు ధన్యులు అవుదురు గాక అన్నారు. ఒకరినొకరు ప్రేమతో ఆప్యాయతతో కలిసిమెలిసి జీవించాలన్నారు. యవ్వనస్తులు యువతీ యువకులు భయభక్తులతో ఉండాలన్నారు. జోన, పాస్టర్ పౌలు, ఆశీర్వాదం, బిక్షపతి, చంద్రం, స్రవంతి, వినోద, రాజమణి, చంద్రకళ, స్వరూప, సరోజ, ఇందిరా, పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్



నవతెలంగాణ-నార్సింగి

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్‌లు యువకులకు నూతన సంవత్సర వేడుకలు చట్టానికి లోబడి చేసుకోవాలని పలు సూచనలు చేసినా కొందరు పెడ చెవిన పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడప వద్దని వారించినా, మండల కేంద్రం లో ఒక్క 31న డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 9 మంది పట్టుబడటం ఆలోచించాల్సిన విషయం. మండల కేంద్రంలోని శేరిపల్లి రోడ్డు, జాతీయ రహదారిపై 31న డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని, అందులో మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై కేసులు నమోదు చేశామని స్థానిక ఎస్ఐ తెలిపారు. యువకులు మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ సూచించారు.

సహృదయంతో క్రీడలు నిర్వహించుకోవాలి

- క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

గత 46 ఏళ్లుగా నిర్విరామంగా క్రికెట్ టోర్నీ నిర్వహించడం హర్షనీయమని. క్రికెట్ టోర్నీని క్రీడాకారులు సహృదయంతో నిర్వహించుకోవాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మినిస్టేడియంలో నిర్వహిస్తున్న 47వ క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం ప్రాముఖ్యమని ఎమ్మెల్యే క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, డైరెక్టర్ పులి సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కర్రావుల శంకర్, యువజన మండలాధ్యక్షులు సందీప్, మాజీ యువజన మండలాధ్యక్షులు మంకాలి ప్రవీణ్, నాయకులు అక్కరవేణి పోచయ్య, భైర సంతోష్, జెల్లా ప్రభాకర్, మంకాలి బాబు, రాసూరి మల్లికార్జున్, పులి రమేశ్, చెన్నారెడ్డి, సాధీక్ పాల్గొన్నారు.

సత్యనారాయణ సేవలు అభినందనీయం

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం బుధవారం 4 సంవత్సరం 184వ రోజుకు చేరుకుంది, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర నాయకుడు లయన్ టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా లయన్ క్లబ్ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమ విద్యను అందజేస్తూ మంచి గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, నేతి శ్రీనివాస్, పరమేశ్వర చారి, ఎన్సీ సంతోష్,అజయ్, అమర్ నాగేందర్, ఆదిమూలం నారాయణ, నర్సింలు గౌడ్, వళ్లంకొండ శ్రీనివాస్,పీ నర్సింలు,రాము తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన అనిల్



నవతెలంగాణ-సిద్దిపేట

నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఎస్ఎస్‌యుఐ జిల్లా నాయకులు అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరంకు వీడ్కోలు పలికారు. కేకులు కట్ చేసి పంచి పెట్టారు. ఒకరు కొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉదయం రంగు రంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటిలో స్వీట్లు పంచుకొంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని షాలేం ప్రార్థన మందిరంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను సంఘ సేవకులు బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో ప్రార్థనలు చేసి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రదర్ అందె విజయ్ కుమార్ దంపతులు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శామ్యూల్, కుమార్, ప్రభాకర్, జాన్ వెస్లీ, జోసెఫ్ హనోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నంగునూరు

నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని బుధవారం నంగునూరు, పాలమాకుల, కోనాయిపల్లి వేంకటేశ్వరాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పాలమాకుల గ్రామంలోని వేంకటేశ్వరాలయంలో గోపూజ, స్వామి వారి అభిషేకం నిర్వహించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో మహిళలు ఇంటి ముందు అందమైన ముగ్గులు వేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

శ్రీ విద్యాసరస్వతీ ఆలయంలో భక్తుల సందడి



నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని శ్రీ విద్య సరస్వతీ ఆలయానికి నూతన సంవత్సర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు సందర్శించారు. పరిసర గ్రామాల నుంచి జంట నగరాల నుంచి వచ్చింటువంటి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు నిర్వహించామని, ఆలయ వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అయ్యప్ప స్వాములకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్ధిపేట : అయ్యప్ప స్వామి మాల విరమణ సందర్భంగా మణికంఠ స్వామి దర్శనం కొరకు శబరిమలై బయలు దేరిన స్వాములకు పట్టణ 20 వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ రియాజుద్దీన్ అల్పాహారంగా పండ్లు అందించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకతీతంగ ప్రతి ఒక్కరు పరస్పరం గౌరవించు కోవాలన్నారు. భారత దేశం గంగా జెమునా తహజీబ్‌కు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రహీమ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేయాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ ఇంటిలో నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించేందుకు కార్యకర్తలు నిరంతరంగా కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కలిసి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని క్షేత్రస్థాయిలో తమ తమ నియోజకవర్గ అభివృద్ధిని సాధ్యమైనంత వరకు చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని క్షేత్రస్థా యికి తీసుకు పోయి ప్రజలకు అందించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇం డ్లు పేదలకు అందే విధంగా చూడవ లసిన అవసరం ఉందన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, భూమిరెడ్డి, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, సత్యనారాయణ, గాడి పల్లి అనూఫ్, గాడి పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్‌కు వచ్చిన సందర్భంగా పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీ కాంతారావు వర్గానికి చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి, మల్లారెడ్డి, రాజు బాబా, మామిడి కృష్ణ, పలువురు నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మైనంపల్లి కాన్వాయ్‌కి ఘన స్వాగతం పలికి ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గజ్వేల్‌లో కాంగ్రెస్ అన్ని స్థానాలను కైవాసం చేసుకోవాలని స్థానిక నాయకులు ఐక్యమత్యంగా ఉండి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-మర్కుక్

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండలంలోని 16 గ్రామాలలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి నర్సింలు, వనం ఆంజనేయులు, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, గుర్రాల నర్సింలు, శ్యాం ప్రసాద్ గౌడ్, శివ, ఆనంద్ యాదవ్, వెంకటేశం, సత్యనారాయణ, భాస్కర్, కృష్ణ, సత్యనారాయణ, రాజు, తదితరులున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో బట్టల పంపిణీ, ఇంద్ర పార్క్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరంగా నర్సారెడ్డి కృషి చేస్తున్నారని వారు గుర్తు చేశారు. కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఒంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, వెంకట్ నరసింహ రెడ్డి, రంగారెడ్డి, భూమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, అక్కారం యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి జన్మదిన సందర్భంగా కొండపాక, కుకునూరు పల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి, వాసవి లింగారావు ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెంకట ఎక్స్ రోడ్ వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అదేవిధంగా కుక్కునూరు పల్లి బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

మండలం కేంద్రంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహిం చారు. జగదేవపూర్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు క్రాంతి, మాజీ ఎంపీపీ బాలేషం గౌడ్, మాజీ సర్పంచ్ కర్ణాకర్, మల్లేశం, మాజీ ఎంపిటిసిలు మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, దయాకర్ రెడ్డి, అజీజ్, గాల్ రెడ్డి, అమర రము, యాదవ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎల్లేశం, రామచంద్రం, వెంకటేష్, నరేష్, శ్రీనివాస్ వెంకటరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్

మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు బుధవారం నూతన సంవత్సర సందర్భంగా ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- అర్ధరాత్రి విషాదం



నవతెలంగాణ-కొండపాక

నూతన సంవత్సర వేళ కొండపాక మండలం వెలికట్టలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మెరుగు భాను చందర్ (22) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఆయన స్నేహితుడు అమ్ముల భాను (19)తో కలిసి మంగళవారం రాత్రి 11 గంటలు దాటిన తర్వాత సొంత పని నిమిత్తం రవీంద్ర నగర్‌కు మోటార్ సైకిల్‌పై వెళ్లారు. తిరిగి రవీంద్ర నగర్ నుంచి వెలికట్టకు మోటార్ సైకిల్ పై వెళుతుండగా వెలికట్ట క్రాస్ రోడ్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెలికట్టకు వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పిన మోటార్ సైకిల్ సూచిక బోర్డుకు తగిలి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టుకోవడంతో భాను చందర్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భానుకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి జ్ఞాపకార్థంగా డప్పులు డ్రెస్సులు పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తన తండ్రి జ్ఞాపకార్థంగా 24 మందికి డప్పులను, దుస్తులను అందజేసినట్లు మిట్టపల్లి పీఏసీఎస్ చైర్మెన్ చింతల శ్రీనివాస్ తెలిపారు. మండలం మిట్టపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘంకు ఆయన తన తండ్రి రిటైర్డ్ టీచర్ చింతల ఐలయ్య జ్ఞాపకార్థంగా అంబేద్కర్ సంఘం సభ్యులకు, డప్పులతోపాటు డ్రెస్సులను ఆయన సోదరుడు మాజీ ఉప సర్పంచ్ సంతోష్ కుమార్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రాములు, మాజీ ఎంపిటిసి అంకుష్ వాలి, నాయకులు కనకమల్లయ్య, జేపీ యాదవ్, గిరి ప్రసాద్, మామిండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ముత్యంరెడ్డి చేసిన సేవలు మరువలేనివి











నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్తరెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, సిద్ది భూపతి గౌడ్ అన్నారు. ముత్యంరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో ఎక్కడలేని విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైతులకు చెక్ డాం నిర్మాణాలు మహిళా భవనాలు గ్రామపంచాయతీ భవనాల వంటి అభివృద్ధి కార్యక్రమాలు ముత్తరెడ్డి ఆయంలోనే జరిగాయని గుర్తు చేశారు. దేశంలో రైతు బాంధవుడు ముత్యంరెడ్డి అని కూడా చెప్పుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల మాజీ సర్పంచ్ కిష్టయ్య, పూధురీ మహేశ్, మిరుదొడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ నవాజోద్దిన్, రాములు, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, భూంపల్లి భీమ్ రావు మాట్లాడుతూ స్వతహాగా చెరుకు ముత్యం రెడ్డి రైతు కాబట్టి రైతులు పడే కష్టాలను చూసి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు తొలగించి, సబ్సిడీలు అందించి, నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతులకు అధిక దిగుబడి, లాభాలు వచ్చే విధంగా చేశారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నిస్వార్థ ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. చెరుకు ముత్యం రెడ్డి రైతు బాంధవుడుగా, అభివృద్ధి ప్రదాతగా, పేదల పెన్నిధిగా చిరస్థాయిగా ఈ రాష్ట్రంలో, దుబ్బాక నియోజకవర్గంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల ఫిషర్మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, మాజీ సర్పంచ్లు గుండా శంకర్, పూజారి నారాయణ, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పల్లె అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు కూతురి చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -దౌల్తాబాద్

దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి రాజకీయ ప్రస్థానం మొత్తం రైతులు పేద ప్రజల అభివృద్ధి కోసమే కొనసాగించాలనే ఆయన ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గానికి ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి పనులు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరాన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగిన ఎప్పుడు కూడా అహంకారం చూపించని రాజకీయ నాయకుడు ముత్యం రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో రైతులు వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకుని బతికేవారని అలాంటి రైతుల కోసం నిరంతరం శ్రమించేవారు. రాష్ట్రవ్యాప్తంగా ముత్యంరెడ్డి లాంటి నాయ కుడు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదన్నారు. కావున ముత్యంరెడ్డి ఆశయాలను సాధించడం కోసం తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆయన బాటలోనే నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, టిపిసిసి మాజీ ఆర్గనైజర్ కర్నాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, నాయకులు స్వామి, మల్లేశం, నందం, కాసిం, సంపత్ రెడ్డి, ఏసు, ఆంజనేయులు గౌడ్, రమేష్, శ్రీనివాస్, ఎల్లయ్య సత్యపాల్, రాజు, శ్రీకాంత్, నాగయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ఉమ్మడి రాష్ట్రంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసిన నాయకుడు చెరుకు ముత్యం రెడ్డి అని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం మండలంలోని బండారుపల్లి మధిర గ్రామం మెట్టు వద్ద స్వర్గీయ ముత్యం రెడ్డి జయంతి సందర్భంగా ముత్యం రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దుబ్బాక నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని కొనియాడారు. ఆ నాడు ఇతర నియోజకవర్గాలలో సింగల్ రోడ్డు లేకుండేనని గుర్తు చేశారు. దుబ్బాక నియోజక వర్గంలో డబుల్ రోడ్లు, సెంటర్ లైటింగ్‌లు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించిన నాయకుడు ముత్యంరెడ్డి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంత పని ఎవరైనా చేశారా అని ప్రశ్నించా రు. భవిష్యత్తులో అభివృద్ధి చేసేందుకు ఇలాంటి నాయకులు ఎవరు ఉండరని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రకాల అభివృద్ధి పనులు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ సమస్యల గురించి ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండి తన సమస్యగా సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ విజయ్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అక్కం స్వామి, ఉపాధ్యక్షులు చిక్కుడు ఉప్పలయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షులు దేవునూరి పోచయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

నిరంతరం అన్నదాతల అభివృద్ధి కోసం కృషి చేసిన రైతు బాంధవుడు దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి అని ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగిందని రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి మాత్రమే చేశారన్నారు. బీఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు ఎవరు అభివృద్ధికి పాటుపడలేదన్నారు. రైతు కుటుంబంలో జన్మించి రాష్ట్ర స్థాయి నాయకునిగా ఎదిగి ప్రజలకు సేవ చేయడానికి మనల్ని ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నారని ఈ పదవి అధికారం ప్రజలు ఇచ్చారు కాబట్టి ఆ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నిస్వార్థంతో వారికి సేవ చేయడానికి ప్రజా ప్రతినిధులు ఉండాలని నిరూపించిన నికార్సైన నాయకుడు చెరుకు ముత్యం రెడ్డి అన్నారు. అనంతరం గెలిచిన బీఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు మేము అంటే మేము అని గొప్పలు చెప్పుకుంటూ ఒకరినొకరు విమర్శలు చేసుకోవడానికే ఉన్నారు తప్ప నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదన్నారు. ఇప్పటి వరకు కూడా దుబ్బాక నియోజకవర్గంలో దివంగత మంత్రి ముత్యం రెడ్డి చేసిన పనులే తప్ప వీరు చేసిందేమీ లేదన్నారు. చెరుకు ముత్యం రెడ్డి అంటేనే అభివృద్ధికి చిరునామాగా నిలిచారన్నారు. అలాంటి మహనీయుడి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి ఆలోచన విధానంలోనే తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజా సేవలోనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, సీనియర్ నాయకులు భూపతిరావు, కిష్టారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, పాలరామ గౌడ్, జానీ, దుర్గాప్రసాద్, రాజు, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నూతన సంవత్సరంలో అందరి ఇండ్లలో సంతోషం మాత్రమే ఉండాలని కోరుకుంటాం. కానీ కొంత మందికి విషాదంతో సంవత్సరం మొదలు అవుతుంది. ఇది చాల దురదృష్టకరం.... నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామానికి చెందిన గట్టు రవీందర్ గుండెపోటుతో మరణించాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు గాధగోని చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి రూ.10 వేల నగదును పంపించారు. నంగునూరు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ వారి కుటుంబానికి అందజేశారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేయమన్నారు. మృతునికి భార్య రాధిక, ముగ్గురు కుమార్తెలు రేవతి, హరివర్ధిని, హరిప్రియలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సాయిశ్యామ్ చింటూ, అఖిల్, చందు, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకుంటాం

నవతెలంగాణ-మిరుదొడ్డి



నిరుపేద కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆదుకుంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పిట్ల మణెవ్వ కుటుంబానికి బుధవారం 50 కిలోల బియ్యాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధర్మారం పెద్దబాబు, దార మల్లయ్య, స్వామి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.